# అంతర్జాతీయ సదస్సుకు గిరిజన విద్యార్థుల ఎంపిక

**సున్నిపెంట, న్యూస్‌టుడే:** ఐక్యరాజ్యసమితి, అమెరికా దేశంలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించనున్న అంతర్జాతీయ సదస్సులో పాల్గొనేందుకుసున్నిపెంటలోని గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభ (ఇంటర్) పాఠశాల విద్యార్థులు నలుగురు ఎంపికైనట్లు ఐటీడీఏ పీఓ రవీంద్రబాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్య, ఆరోగ్యం, పేదరిక నిర్మూలన, అటవీ సంరక్షణ అంశాలపై ఆ సదస్సు జరుగుతుందన్నారు. ఈ నెల 13వ తేదీ నుంచి నాలుగురోజులు జరిగే దీనికి దేశ విదేశాల నుంచి నిపుణులు, ఆచార్యులు, విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. ఇక్కడినుంచి తాటి వెంకటలక్ష్మి, భూమని చెంచులక్ష్మి, యాకసిరి శివకుమార్, చేపూరి నాగరాజు ఎంపికైనట్లు చెప్పారు. ప్రాజెక్టు అధికారిగా తనకు, ప్రజాచైతన్య యువజన సంఘం అధ్యక్షుడు యు. శకిన్‌కుమార్‌లకు ఆహ్వానం లభించినట్లు తెలిపారు.



ఎంపికైన విద్యార్థులతో పీఓ రవీంద్రబాబు